క్లుప్తంగా

వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు


ప్రత్యేకాలంకరణలో స్వామివారు

పొదలకూరు : పట్టణంలోని శ్రీనివాస లేఅవుట్‌లో ఉన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామి అమ్మవార్ల పల్లకిసేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనం ఇచ్చారు. అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

గొలగమూడిలో వైద్య శిబిరం


విద్యార్థినికి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

వెంకటాచలం : మండలంలోని గొలగమూడి వద్దనున్న మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ బాలికల పాఠశాలలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు విద్యార్థినులకు కంటి, దంత పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఆరోగ్యంపై విద్యార్థి దశ నుంచే ప్రత్యేక శ్రద్ధ అవసరమని ఈ సందర్భంగా వైద్యులు సూచించారు. చిన్న చిన్న వ్యాధులు వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి.కొండల్‌రావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

స్టేట్ మీట్‌కు పొదలకూరు విద్యార్థినులు


స్టేట్‌మీట్‌కు ఎంపికైన విద్యార్థినులు

పొదలకూరు : నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో శనివారం జరిగిన స్టేట్‌మీట్ ఎంపికల్లో పొదలకూరు డీఎన్నార్ జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎంపికయ్యారు. టి.శృతి, ఎస్.మౌనిక, బి.లక్ష్మీప్రియ, పి.అనుష్క, పి.వినీత, జె.ఐశ్వర్య ఎంపికయ్యారు. ఈనెల 9వ తేదీన వీరు శ్రీకాకుళంలో జరిగే స్టేట్‌మీట్లో పాల్గొంటారని పీడీ పార్వతి వెల్లడించారు. ఈ సందర్భంగా పీసీ చైర్మన్ పి.సురేఖ, పీఈటీ సునంద విద్యార్థినులను అభినందించారు.

ఘనంగా గంధ మహోత్సవం



నెల్లూరు రూరల్: కొత్తూరు పరిధిలోని శ్రామిక నగర్‌లో గల ఖాజా గరీబ్ నవాజ్ దర్గా వద్ద గంధ మహోత్సవాన్ని వేడుకగా శనివారం నిర్వహించారు. ముస్లిం మతపెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అన్నదానాన్ని నిర్వహించారు. గంధాన్ని పలు ప్రాంతాల్లో ఊరేగించారు. జమీర్, చాన్‌బాషా, రసూల్‌బాషా, మహబూబ్, మస్తాన్, మాసూమ్‌వలీ, రహమత్‌బాషా, యస్దానీ, చోటూ, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు ప్రజలే స్టార్ క్యాంపెయినర్లు

• మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి


దువ్వూరువారిపాళెంలో సీసీరోడ్లు, డ్రెయిన్లను ప్రారంభిస్తున్న మంత్రి కాకాణి

ముత్తుకూరు : రాబోయే ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విజయానికి ప్రజలే స్టార్ క్యాంపెయినర్లుగా మారారని రాష్ట్ర వ్యవసాయ–సహకార శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని దువ్వూరువారిపాళెం, డమ్మాయపాళెంలో పలు అభివృద్ధి పనులు, కార్యక్రమాలను శనివారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రసంగించారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులను ఎన్నికలకు సిద్ధం చేస్తూ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తలపెట్టిన సభలు విజయవంతం అవుతుంటే, వీటికి పోటీగా చంద్రబాబు ఏర్పాటు చేసే సభలు జనం లేక వెలవెల పోతున్నాయని ఎద్దేవా చేశారు. దెందులూరులో ముఖ్యమంత్రి పాల్గొన్న 'సిద్ధం' సభకు ప్రజల నుంచి విశేష స్పందన, ఆదరణ లభించిందన్నారు. అయితే, చంద్రబాబు తలపెట్టిన సభల్లో జనం లేక ఖాళీ కుర్చీలనుద్దేశించి ప్రసంగించాల్సి రావడం సిగ్గుచేటు అన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో ఎవరు అధికారంలోకి వస్తారనేది ఈ సభలకు లభించే ఆదరణ ద్వారా స్పష్టమవుతోందన్నారు.

సోమిరెడ్డికి టికెట్టు ఖరారు కాలేదు

సర్వేపల్లి నుంచి పోటీ చేసేందుకు ఇప్పటి వరకు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి టికెట్టు ఖరారు కాలేదని కాకాణి ఎద్దేవా చేశారు. ఆయన టికెట్టు లేకుండా బస్సులో ప్రయాణం చేసినట్లు ఉందన్నారు. ఒక వేళ పోటీ చేయదలచుకుంటే ఆయన్ను ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. దేశంలోనే వరుసగా ఐదు సార్లు ఓటమిపాలయ్యే నేతగా అరుదైన రికార్డు నెలకొల్పుతాడని చెప్పారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు మెట్టా విష్ణువర్ధనరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నెల్లూరు శివప్రసాద్, సర్పంచ్‌లు కృష్ణవేణి, సన్నారెడ్డి హారతి, పార్టీ నాయకులు దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, దువ్వూరు విజయభాస్కర్‌రెడ్డి, సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, పోచారెడ్డి చెంగారెడ్డి, పాముల శ్రీనివాసులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రగతి పరుగులు


రేబాల గ్రామం లక్ష్మీపురంలో సీసీరోడ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రసన్న

• అభివృద్ధిని చూసి ఓటేయండి
• కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ప్రగతి పరుగులు పెడుతున్నట్లు కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో పూర్తి చేసిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రసన్న శనివారం ప్రారంభించారు. చెల్లాయపాళెం గ్రామంలో రూ.21.80 లక్షలతో నిర్మించిన ఆర్బీకే, నాగమాంబపురంలో రూ.43.60 లక్షలతో సచివాలయం, రేబాల–1లో జీజీఎంపీ నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన సీసీరోడ్లు, సైడ్ డ్రెయిన్లను ప్రారంభించారు. అనంతరం రేబాల–2లో జీజీఎంపీ నిధులు రూ.20 లక్షలు, దామరమడుగు–1లో రూ.20 లక్షలు, దామరమడుగు–2లో రూ.20 లక్షలతో నిర్మించిన సీసీరోడ్లు, సైడ్ డ్రెయిన్లను ఎమ్మెల్యే ప్రారంభించారు.

నగర పంచాయతీ పరిధిలో..

బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ పరిధి రామచంద్రాపురంలో ఎంపీలాడ్స్ నిధులు రూ.15 లక్షలతో సీసీరోడ్లు, నుడా నిధులు రూ.కోటితో నిర్మించిన సైడ్ డ్రెయిన్స్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసన్న మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమ వైఎస్సార్‌సీపీకి రెండు కళ్లు అని తెలిపారు. తమ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి ఏ ప్రభుత్వంలో జరగలేదన్నారు. టీడీపీ నేతల మాటలు తప్ప చేతలు లేవని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధిని చూసి ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో డీఏఏబీ చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి, పచ్చిపాల రాధాకృష్ణ, చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

• వీఎస్‌యూ వైస్ చాన్సలర్ సుందరవల్లి


విద్యార్థులను అభినందిస్తున్న వీసీ సుందరవల్లి

వెంకటాచలం : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని వీఎస్‌యూ వైస్ చాన్సలర్ జీఎం సుందరవల్లి సూచించారు. వీఎస్‌యూలో మెరైన్ బయాలజీ విభాగం విద్యార్థులు జి.నరసింహ, పి.సుబ్రహ్మణ్యం ఆడుదాం ఆంధ్రా పోటీల్లో ఖోఖోలో జిల్లా స్థాయిలో సత్తా చాటి ఈనెల 7వ తేదీన విశాఖపట్నంలో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారిని శనివారం వీఎస్‌యూలో అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ సత్తా చాటి వీఎస్‌యూకు గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కేవలం చదువులకే పరిమితం కాకుండా, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలపైనా ఆసక్తి చూపాలన్నారు. క్రీడలు శారీరక ధృడత్వాన్ని పెంచడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలియజేశారు. కార్యక్రమంలో వీఎస్‌యూ రిజిస్ట్రార్ డాక్టర్ పి.రామచంద్రారెడ్డి, ప్రిన్సిపల్ విజయానంద్ కుమార్ బాబు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

భద్రతా ప్రమాణాలపై అవగాహన


జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న పోర్టు సీఓఓ, సిబ్బంది

ముత్తుకూరు : భద్రతా ప్రమాణాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అదానీ కృష్ణపట్నం పోర్టు సీఓఓ రాజన్‌బాబు అన్నారు. కృష్ణపట్నంలోని పోర్టులో 35వ జాతీయ రహదారుల భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొని, ప్రసంగించారు. పోర్టులో భద్రతా ప్రమాణాలతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకొంటున్నామన్నారు. ప్రమాద రహిత పోర్టుగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. అనంతరం కృష్ణపట్నం సీఐ వెంకటరెడ్డి, ఎస్సై శ్రీనివాసరెడ్డిలతో కలిసి విద్యార్థులు చేపట్టిన ర్యాలీని ప్రారంభించారు. అడ్మిన్ హెడ్ గణేష్‌శర్మ, సెక్యూరిటీ హెడ్ వెంకటేష్ భాస్కరన్, సెక్యూరిటీ డీజీఎం మనోహరబాబు పాల్గొన్నారు.

15లోపు పంట నమోదు చేయించుకోవాలి


అలూరుపాడులో పంట నమోదు జాబితాలను పరిశీలిస్తున్న డీఏఓ సత్యవాణి

• డీఏఓ సత్యవాణి

కొడవలూరు: ఈనెల 15వ తేదీలోగా ప్రతి రైతు పంట నమోదు, ఈ–కేవైసీ పూర్తి చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారిని పి.సత్యవాణి సూచించారు. మండలంలోని రామన్నపాళెం, ఆలూరుపాడుల్లో శనివారం ఆమె క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నమోదు జాబితాలను పరిశీలించారు. జాబితాలో నమోదు వివరాలు ఖచ్చితంగా ఉన్నాయా లేదా పరిశీలించి రైతులను విచారించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు పంట నమోదుతో పాటు ఈ–కేవైసీ కూడా విధిగా చేయించుకోవాలన్నారు. పంట నమోదు జాబితా ఆధారంగానే పంట బీమా, పంట నష్టం, ధాన్యం కొనుగోలు, సున్నా వడ్డీ, పంట రుణాలు తదితర పథకాల అమలు జరుగుతాయన్నారు. అందువల్ల రైతులు బాధ్యత తీసుకుని వీఏఏను సంప్రదించి పంట నమోదు, ఈ–కేవైసీ పూర్తి చేసుకోవాలన్నారు. పంట నమోదుకు ఈనెల 15వ తేదీ తుది గడువుగా పేర్కొన్నందున ఆ లోపు ప్రతి రైతు పూర్తి చేసుకోవాలని కోరారు. డీఏఓ వెంట జిల్లా వ్యవసాయ కార్యాలయం ఏడీఏ నర్సోజి, ఎంఏఓ లక్ష్మి, వీఏఏలు ఆర్.నిహారిక, కేవీ పృథ్వీ, రైతులు ఉన్నారు.

నేడు కనుపూరుకు మంత్రి కాకాణి రాక

వెంకటాచలం: మండలంలోని కనుపూరు గ్రామంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదివారం పర్యటిస్తారని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య శనివారం తెలిపారు. ఉదయం 10.30 గంటలకు గ్రామానికి చేరుకుని నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తారని తెలియజేశారు.

మంత్రి కాకాణి పరామర్శ

పొదలకూరు : మండలంలోని చెన్నారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేతలు నోటి మాలకొండారెడ్డి, కోడూరు ఆనంద్‌రెడ్డిలను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి శనివారం పరామర్శించారు. మాలకొండారెడ్డి వయస్సు పైబడి రాజకీయాల్లో క్రియాశీలకంగా లేకపోవడంతో ఆయన యోగక్షేమాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఆనంద్‌రెడ్డి కాలికి గాయమై విశ్రాంతి తీసుకుంటుండగా మంత్రి వెళ్లి పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.

చోరీ కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్

నెల్లూరు(క్రైమ్): చోరీలకు పాల్పడి.. కళ్లుగప్పి తిరుగుతున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. దర్గామిట్ట పోలీస్‌స్టేషన్లో శనివారం నిర్వహించిన సమావేశంలో నిందితుల వివరాలను ఇన్‌స్పెక్టర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, ఎస్సై రమేష్‌బాబు వెల్లడించారు. మూలాపేటకు చెందిన ఫక్రుద్దీన్, కొత్తూరు చౌటమిట్టకు చెందిన రఫీ వరుసకు అన్నదమ్ములు. చిన్నతనం నుంచే చెడు వ్యసనాలకు బానిసై నేరాల బాటపట్టారు. నిందితులపై ఇప్పటికే చిన్నబజార్, వేదాయపాళెం, బుచ్చిరెడ్డిపాళెం పోలీస్‌స్టేషన్లలో హత్య, హత్యాయత్నాలు, దొంగతనం కేసులున్నాయి. పలుమార్లు అరెస్టయి జైలుకెళ్లొచ్చినా వీరి ప్రవర్తనలో మార్పురాలేదు. జీజీహెచ్ ఎదురుగా ఉన్న చార్టెడ్ అకౌంటెంట్ దిల్దార్ కార్యాలయ తాళాలను గతేడాది డిసెంబర్‌లో వీరు పగలగొట్టి అందులో ఉన్న రెండు ల్యాప్‌టాప్‌లను చోరీ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన దర్గామిట్ట పోలీసులు సాంకేతికత ఆధారంగా నిందితులను గుర్తించారు. ఇన్‌స్పెక్టర్, ఎస్సై తమ సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి, నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో పద్మావతి సెంటర్ వద్ద నిందితులను అరెస్ట్ చేసి వారి నుంచి రెండు ల్యాప్‌టాప్‌లతో పాటు వేర్వేరు ప్రాంతాల్లో దొంగలించిన రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాటి విలువ రూ.55 వేలు ఉంటుందని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసిన సిబ్బందిని నగర డీఎస్పీ శ్రీనివాస రెడ్డి అభినందించారు.

వాలీబాల్ విజేతలకు అభినందన


విజేత జట్టును అభినందిస్తున్న నేతలు

కొడవలూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా జిల్లా స్థాయి పోటీల్లో కొడవలూరు మండలం కొత్తవంగల్లు ఉన్నత పాఠశాలకు చెందిన వాలీబాల్ బాలికల జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ జట్టుకు జిల్లా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేతుల మీదుగా శనివారం రూ.60 వేల చెక్కు, కప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను కొత్తవంగల్లు వైఎస్సార్‌సీపీ నేతలు సి.మనోహర్‌బాబు, వేముల వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి శిఖామణి, పీడీలు ప్రత్యేకంగా అభినందించారు.

తగిన జాగ్రత్తలు పాటించాలి


మాట్లాడుతున్న ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి


రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

కోవూరు : వాహనదారులు తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వరరెడ్డి అన్నారు. కోవూరులోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు శనివారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన హాజరై, మాట్లాడారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని, అతివేగం ప్రమాదమని సూచించారు. ఎక్కడైనా రోడ్డు ప్రమాదం జరిగితే భయపడకుండా క్షతగాత్రులను ఆస్పత్రికి తీసుకెళ్లి జీవితాలను కాపాడాలన్నారు. రహదారుల్లో ఎక్కడ పడితే అక్కడ వాహనాల పార్కింగ్ చేయరాదని తెలిపారు. రహదారి భద్రత, మోటార్ వాహనాల చట్టం నిబంధనలు పాటించడం మనందరి బాధ్యత అని గుర్తుచేశారు. కార్యక్రమంలో రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ సందీప్‌కుమార్, సీఐ, ఎస్సైలు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో సంబరాలు



నెల్లూరు(మినీబైపాస్): బీజేపీ సీనియర్ నేత, రామ జన్మభూమి ఉద్యమ పోరాటయోధుడు ఎల్కే అద్వానీకి కేంద్ర ప్రభుత్వం భారతరత్నను ప్రకటించిన నేపథ్యంలో నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో సంబరాలను శనివారం జరుపుకొన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి, కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి ఆంజనేయరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందుకూరుపేట రూరల్ బ్యాంక్ చైర్మన్‌గా గునుపాటి


గునుపాటి సురేష్‌రెడ్డి

ఇందుకూరుపేట: ఇందుకూరుపేట కో–ఆపరేటివ్ అగ్రికల్చరల్ సొసైటీ(రూరల్ బ్యాంక్) చైర్మన్‌గా గునుపాటి సురేష్ రెడ్డి నియమితులయ్యారు. డైరెక్టర్లుగా సంగం వెంకయ్య, చిట్టిబోయిన కృష్ణప్రసాద్ కొనసాగుతున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి ఉత్తర్వులు జారీ చేశారు. చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్న సురేష్‌రెడ్డికి పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

తెలుగు పండిట్‌కు సన్మానం



మనుబోలు : మండల కేంద్రంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో తెలుగు పండిట్ హల్లెలూయ కుమారి పదవీ విరమణను పురస్కరించుకుని ఆమె భర్త విజయ్‌కుమార్‌తో కలిపి శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె సేవలను హెచ్‌ఎం వసంత కుమారి కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ గుండాల వజ్రమ్మ, మండల ఉపాధ్యక్షుడు తిక్కవరపు వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ రాజేశ్వరమ్మ, వైఎస్సార్‌సీపీ నేతలు బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, ముంగర రవీంధర్‌రెడ్డి, దువ్వూరు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన


నిరసన తెలుపుతున్న రెవెన్యూ అధికారులు

మనుబోలు : విశాఖ జిల్లాలో తహసీల్దార్ రమణయ్య హత్యను ఖండిస్తూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద అధికారులు నల్లబ్యాడ్జీలతో శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ అధికారులపై కొందరు దాడులకు పాల్పడడం దారుణమన్నారు. ఇలాంటి చర్యలను ప్రతిఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు. తహసీల్దార్ శివకృష్ణయ్య, డీటీలు శివప్రసాద్, శ్రీకాంత్‌రెడ్డి, సర్వేయర్లు, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.


మహిళల క్రికెట్‌లో ప్రథమ బహుమతి గెలుచుకున్న సర్వేపల్లి నియోజకవర్గ జట్టు


మహిళల వాలీబాల్‌లో సత్తాచాటిన కోవూరు నియోజకవర్గ జట్టు

సత్తా చాటిన కోవూరు క్రీడాకారులు

ఆడుదాం ఆంధ్రా జిల్లా స్థాయి పోటీల్లో కోవూరు నియోజకవర్గ క్రీడాకారులు సత్తా చాటారు. నెల్లూరు నగరంలో శనివారం ముగిసిన క్రీడాపోటీల్లో సర్వేపల్లి మహిళల టీమ్ విజేతగా నిలువగా పలు క్రీడల్లో కోవూరు నియోజకవర్గ జట్లు విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాయి. ఈ సందర్భంగా విజేతలకు మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ట్రోఫీ అందజేసి అభినందనలు తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్


క్రికెట్‌లో ప్రథమ బహుమతి గెలుచుకున్న కోవూరు జట్టు


ఖోఖోలో ప్రథమ బహుమతి గెలుచుకున్న కోవూరు జట్టు


కబడ్డీలో ప్రథమ బహుమతి గెలుచుకున్న కోవూరు జట్టు


వాలీబాల్‌లో ప్రథమ బహుమతి గెలుచుకున్న కోవూరు జట్టు